# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 04 జనవరి 2023


## తంబళ్లపల్లె నియోజకవర్గం చరిత్ర మారుస్తా

**- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి**



**తంబళ్లపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధిని ఎన్నడూ లేని విధంగా చరిత్రలో నిలుపు తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆరు మండలాల జగనన్న పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతి అవ్వా తాతలకు వితంతువులకు పెన్షన్ పెంచి చిన్న వయసులోనే ఆరాధ్య దైవంగా నిలిచినట్లు చెప్పారు. తొలుత మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆరు మండలాల, ఐకేపీ మహిళలు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలతో పాటు వైకాపా నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా సీఎం కృషి చేస్తే ఎమ్మెల్యే ప్రతి గడపతో పాటు ప్రతి ఒక్కరికి న్యాయం చేసి ఆదర్శంగా నిలిచారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

## స్త్రీని పూజించి గౌరవించడమే మన సాంప్రదాయం

**రాయచోటి అర్బన్.జనవరి 03 ప్రభాతవార్త**

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటిబచావో బేటి పడావో ప్రతి ఏటా జనవరి 24వ తేదీన నిర్వహిస్తున్నాము. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో ఆడపిల్ల అని తెలియగానే బ్రుణహత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు విధిస్తున్నారని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డి అన్నారు. వాటిని నిర్మూలించి ప్రత్యేక దృష్టి సాధించే దిశగా భారత ప్రభుత్వం నేషనల్ గల్స్ డెవలప్‌మెంట్ మిషన్ పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా ఈ రోజు డైట్ కళాశాల నందు వ్యాసరూప వక్తృత్వ, పోస్టర్ పెయింటింగ్ అంశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 2008లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవంను ప్రారంభించడం జరిగిందని డిస్ట్రిక్ట్ మాస్ మీడియా ఆఫీసర్ దేవస్థామని అన్నారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. సమాజంలో మహి ళలు హోదాలను ప్రోత్సహించడానికి మరియు అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘీక వివక్ష,దోపిడిని తొలగించడం చాలా అవసరం. సమాజంలో ప్రజల అవసరం గురించి అవగాహన పెంచడానికి వివిధ రాజకీయ మరియు కమ్యూనిటి నాయకులు సమాన విద్య మరియు ప్రాథమిక స్వేచ్ఛ కోసం అమ్మాయిల గురించి ప్రజలకు చెప్పడం జరిగింది.




## అడ్డుఅదుపు లేకుండా యధేచ్ఛగా కబ్జాలు

## భారీ యంత్రాలతో నదీ గర్భాన్ని తోడేస్తున్న ఇసుక మాఫియా

ప్రకృతి నుంచి సహాయ సహకారాలు పొందుతాం.. ప్రకృతి ప్రతిఫలాపేక్ష రహితముగా సమస్త జీవరాశి లేదనకుండా ఆ భగవంతుడు అన్నీ సమకూర్చాడు. కానీ మనిషి దొరికినంత దోచుకుని స్వార్థపరుడ య్యాడు. సమస్త జీవరాశులకు జీవనాధారమైన నదులను దోచేసుకుంటున్నాడు. నదీ గర్భాలను భారీ యంత్రాలతో తోడేస్తున్నాడు. కరువు సీమ అయిన రాయలసీమలో అన్నమో రామచంద్ర అనేదికు బదులు నీరో రామచంద్ర అని ప్రజలు గగ్గోలు పెట్టిన ఘటనలు ఎన్నో చూశాం... చూస్తు న్నాం. కానీ మానవుడు మాత్రం తన స్వార్థం కోసం జీవరాశులను ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్న వైనం పై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

**కడప, జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి :**

రాయలసీమ అంటే రతనాల సీమంటూ గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఇక్కడ రతనాలు మాట దేవుడెరుగు ఎటు చూసినా రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు ఇదీ రాయలసీమ దుస్థితి. ఆ భగవంతుడు ప్రసాదించిన నదీ జలాలతో పాటు నాటి రాజుల కాలంలో నిర్మించిన చెరువులు, కుంటలు, కాలువలు కూడా భూ కబ్జాదారులు ఇష్టానుసారం ఆక్రమించుకుని దర్జాగా అనుభవిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కుందూ, చెయ్యేరు నదులు, పింఛా, పెన్నా, బహుదా, పాపాఘ్ని, చిత్రావతి, మాండవ్య, గుంజన, సగిలేరు నదులతో పాటు త్రాగు, వ్యవసాయానికి ఉపయోగపడే చెరువులు కూడా ఆక్రమణకు గురైన ఘటనలు కోకొల్లలు. అక్రమాలపై ఎన్నో మార్లు పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నిర్లక్ష్యంతో కబ్జాదారులు చెలరేగిపోతున్నారు. కబ్జాదారులచే కరెన్సీ కట్టలతో కొంతమంది అధికారులు వారికి వత్తాసు పలుకుతూ ఏకంగా పట్టాలనే ఇచ్చేస్తున్నారు. రెవెన్యూ శాఖ, భూగర్భశాఖ, విద్యుత్ శాఖలతో పాటు పంచాయతీరాజ్ కూడా పట్టించుకోకపోవడంతో చెరువులు, కుంటలు మాయమై పోతున్నాయి. నదుల పరిస్థితి చూస్తే కుదించి పోతున్నాయి. నది ఇరుప్రక్కల నదులను ఆక్రమించి పంటపొలాలుగా తయారు చేశారు. కంచెలు వేసి కొన్ని ప్రాంతాలలో ప్లాట్లుగా తయారు చేసి అమ్మేస్తున్నారు. నదీ ప్రవాహ ప్రాంతాలలో భారీగా భవనాలు, కళ్యాణమండపాలు వెలిశాయి. అటు నదులను ఆక్రమించి, ఇటు భారీ యంత్రాలతో నదీ గర్భమ్మతల్లిని తోడేస్తున్నారు. జిల్లాలో మూడేళ్ల కొకసారి నీళ్లో రామచంద్రా అంటూ నీటి కోసం అవస్థలు పడుతున్న సంఘటనలు ఎన్నో చూశాం. నేడు భూకబ్జాదారులు ఇష్టానుసారం జీవనదులను జీవం లేకుండా చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొంత మంది నేతలు, కబ్జాదారుల ఇష్టానుసారంతో ఉమ్మడి కడప జిల్లాలో కబ్జాదారులది ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి జీవనదులను కాపాడి రాయలసీమ ప్రజలకు నీటికష్టాలు లేకుండా చూడాలని ఆశిద్దాం. దీనిపై అధికారులు ఏమాత్రం స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## ఫోన్ చేసిన పది నిమిషాల్లోగా అంబులెన్స్ చేరుకోవాలి

**108 వాహనాల పనితీరు సేవలపై ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలి**

**ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి అత్యవసర వైద్య సేవలు అందించండి**

**సంబంధిత వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

**రాయచోటి.జనవరి 03 ప్రభాతవార్త**



అత్యవసర, ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి 24 గంటలు ఉచిత అంబులెన్స్ సేవలందించాలని, ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల్లోగా అంబులెన్స్ చేరుకోవాలని సంబంధిత వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 108, 104 అంబులెన్స్ సేవలు, వాహనాల పనితీరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్‌ల పనితీరు, జిల్లాలో ఉన్న మొత్తం వాహనాలు ఎన్ని, వినియోగంలో ఎన్ని ఉన్నాయి, ఫోన్ చేస్తే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎన్ని నిమిషాల్లో చేరుకోవాలి, 104, 102 వాహనాల పనితీరు, ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవలు తదితరాలపై వైద్య అధికారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు జిల్లాలో 108 అంబులెన్స్ వాహనాలు 32 ఉన్నాయని, అలాగే 104 వాహనాలు 30, 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ 14 ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. 108 వాహనాలలో 6 వాహనాలు మరమ్మత్తులు వల్ల ఆఫ్‌రోడ్‌లో ఉన్నాయని అధికారులకు వివరించారు. జిల్లాలోని అన్ని వాహనాల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 108 సేవలపై ప్రతి రోజు పర్యవేక్షణ చేసి మెరుగ్గా మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌వోను కలెక్టర్ ఆదేశించారు. 108 అంబులెన్స్‌లను పిహెచ్‌సిలో ఉన్న డాక్టర్‌లు మానటరింగ్ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే జిల్లాలో అందిస్తున్న 108, 104, 102 సేవలపై కలెక్టర్ ఆరాతీసి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో డిఎంహెచ్‌వో డా.కొండయ్య, డిసిహెచ్‌ఎస్ డా.చంద్రశేఖర్, 1048, 104 కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యను, క్రీడలను సమానంగా చూసుకోవాలి

**ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 3 ప్రభాతవార్త**



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, పంజం, ధ్వజారెడ్డి, తోట సాయిలు

విద్యార్థులు క్రీడలను, విద్యను సమానంగా స్వీకరించాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో తైక్వాండో క్రీడల్లో గెలుపొందిన ఆంధ్ర పబ్లిక్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులను ఆయన బహుమతులతో అభినందించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన విద్యా విధానంలో సమూల మార్పులు చేసి విద్య కోసం ప్రత్యేక ప్రణాళికతో చక్కటి విద్యాఅవకాశాలు ఏర్పాటు చేశారని, నాడు నేడు పథకం ద్వారాం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలు పూర్తిస్థాయిలో ఆధునీకరించబడ్డాయని అన్నారు. విద్యను, క్రీడలను సమూలంగా చక్కటి వాతావరణంలో అభ్యసించేవిధంగా ఆయన సంసిద్ధం చేశారని అన్నారు. అదేవిధంగా కోడూరు పట్టణానికి చెందిన ఆంధ్రా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తైక్వాండోలో ఉన్నతంగా విజయాలు సాధించి గోల్డ్‌మెడల్ కూడ సాధించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇదే స్థాయిలో క్రీడలతో ఉన్నత ఖ్యాతిని సంపాధించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఆంధ్ర పబ్లిక్ స్కూల్ యజమాని శ్రీధర్, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కంద్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, అగ్రహారం రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, గోపి, రామక్రిష్ణ, బిసి విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ కాన్పుల వార్డులో కలకలం..

**- పురిటి బిడ్డను ఎత్తుకెళ్లిన బెంగళూరుకు చెందిన మహిళ**

**- లబోదిబోమంటున్న బాధితులు**

**- ఎట్టకేలకు ఐటీఐ వద్ద నిందితురాలి నుంచి శిశువు స్వాధీనం..**

**- కాన్పుల వార్డులో సిబ్బంది నిర్లక్ష్యంపై బాధితులు ఆగ్రహం**




**కడప క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:**

నగర శివార్లలోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస (రిమ్స్)లో మంగళవారం చిన్నారి అపహరణ కలకలం రేపింది. కాన్పుల వార్డులో పుట్టిన ఒక రోజు బాబును ఎత్తుకెళ్లిన మహిళపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ మహిళ బంధువులు, కాన్పుల వార్డులోని సిబ్బంది, వైద్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉత్కంఠకు దారితీసింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపురం మండలం చిన్న చెప్పలికి చెందిన మహాబూబ్ గత నెల 26న కాన్పు కోసం రిమ్స్ కాన్పుల వార్డులో ప్రసవం కోసం చేరింది. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆపరేషన్ ఆపరేషన్ అనంతరం శిశువును ఐసీయూ వార్డులో ఉంచారు. ఏ సమయంలో ఓ గుర్తు తెలియని మహిళ ఐసీయూ వార్డులో ఉన్న బిడ్డను తీసుకొని ఉడాయించింది. కొద్దిసేపటికీ చాంద్‌బీకి చెందిన బంధువులు శిశువు కనిపించలేదని సిబ్బందిని ప్రశ్నించగా వారు తమకు తెలయదనడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. రిమ్స్ పోలీసులకు మహిళ బంధువులు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ద్వారా పరిశీలించగా ఓ గుర్తు తెలియని మహిళ అపహరించినట్లు గుర్తించి గాలించారు. మహిళను ఐటీఐ దగ్గర పట్టుకొని బిడ్డను స్వాధీనం చేసుకున్నారు. అయితే అపహరించిన మహిళను షేక్ షబనం బేగంగా గుర్తించారు. ఆమె రాజంపేట నుంచి ఆమె తల్లిదండ్రులు బెంగుళూరులో స్థిర నివాసం ఏర్పరచుకోవడంతో అక్కడే ఉన్నట్లు, తనకు పిల్లలు లేకపోవడంతో ఎలాగైనా ఒక బిడ్డను తెచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రిమ్స్ సీఐ రామచంద్ర ఆ మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. కాగా రిమ్స్‌లో గతంలో ఇలాంటి ఘటనలు పలుమార్లు చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ అక్కడున్న సిబ్బంది, నర్సులు ఎలాంటి ముందస్తు చర్యలు, బాధ్యతాయుతంగా ప్రవర్థించకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిమ్స్ ఉన్నతాధికారులు మాత్రం తాము కాపలా ఉండలేము కదా అని అక్కడి వారితో వారించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2023ను పూర్తి చేయాలి

**భారత ఎన్నికల కమిషనర్ రోల్ అబ్జర్వర్ పి.ఎస్. ప్రద్యుమ్న సమీక్ష**

**కడప, జనవరి 3 ప్రభాతవార్త :**



ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా - 2023ను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని భారత ఎన్ని కల కమీషన్ రోల్ అబ్జర్వర్ పి.ఎస్. ప్రద్యుమ్న.. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో భారత ఎన్నికల కమీషన్ రోల్ అబ్జర్వర్ పి.ఎస్. ప్రద్యుమ్న కలెక్టర్ విజయ్ రామరాజు, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్‌లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2023 అమలుపై ఈ.ఆర్.ఓ. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ పి.ఎస్. ప్రద్యుమ్న ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని జిల్లాలో నియోజకవర్గాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెలలో తుది ఎన్నికల జాబితా ప్రచురణ నేపథ్యంలో గత డిసెంబ నెల 25వ తేదీ నాటికి జిల్లా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను ఇప్పటికే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని.. అందుకు సంబంధించిన కార్యాచరణ పురోగతిపై ఈఆర్వోలు, ఏఈ ఆర్వోలకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో కొత్తగా ఓటు నమోదు కోసం ఫారమ్-6, నకిలీ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపునకు ఫారమ్-7, మార్పుల కొరకు ఫారమ్-8 లను ఉపయోగిస్తూ జాబితాను పూర్తి చేయాలన్నారు. ఫారమ్-6బి ద్వారా ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల మార్పు మొదలైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈపి రేషియోలో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా 18-19 వయస్సులో ఉన్న వారు, ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితా తయారీలోను తహసిల్దార్లు, ఈఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని.. రానున్న ఎన్నికలకు సంబంధించి చేపడుతున్న నిర్వహణ ఏర్పాట్ల పురోగతిని రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు.. జిల్లాలో అన్ని పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు ధర్మాచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎన్నికల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీతో పండుటాకుల పరవశం

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష**



**కడప, జనవరి 3 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమంలో ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 10 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మల్లికార్జున ఆధ్వర్యంలో చిన్నచౌక్ సచివాలయం- 1 పరిధిలోని భాగ్యనగర్ కాలనీ,చిన్న చౌక్ వద్ద గల పలు వీధులలోని పలు ప్రాంతాలలో పర్యటన. 73వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మంజుమియా భాగ్యనగర్ కాలనీ అలహాబాద్ బ్యాంక్ నుండి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మల్లికార్జున ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లిఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. అలాగే 10వ డివిజన్ పరిధిలో అవ్వాతాతలకు ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా చేతుల మీదుగా వైఎస్ ఆర్ పింఛన్ కానుకలో పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 10 వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ,నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, పసుపులేటి రాజేశ్వరి, నరాయనమ్మ, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, నగర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల లూటి ప్రశ్నించిన వారిపై లాఠీ

**-వైసిపి ప్రభుత్వంలో షాక్ కొట్టించే కరెంటు ధరలు**

**-జగన్ ప్రభుత్వంలో ఆగని రైతున్నల ఆత్మహత్యలు -మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**




**రాయచోటి.జనవరి 03 ప్రభాతవార్త**

రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలును తెలుసుకుని వారికి భరోసా ఇవ్వడమే టీడిపి ధ్యేయమన్నారు. రాయచోటి పట్టణం కొత్తపల్లిలో మంగళవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాము కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మొత్తం పది అంశాలను ప్రజలలోకి తీసుకెళుతున్నట్లు ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలలో వ్యతిరేకత ఏర్పడటంతో నాయకులు ముఖం చాటేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆకాశంలో ధరలు, పేదల భయం, గుప్పెట్లో ఆడబిడ్డలు, నిరుద్యోగయువత, భవిత చిత్తు, గిట్టని గిట్టుబాటుధరలు, రైతన్నల ఆత్మహత్యలు, గుంతలమయమయిన రోడ్లు, ఇసుక ఎక్కడికెళుతోందో జగన్‌కే ఎరుక, నిధుల లూటి ప్రశ్నించిన వారిపై లాఠీ, షాక్ కొట్టించే కరెంటు ధరలు ఇలాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లి, వాటిని వివరించే ప్రయత్నం చేస్తున్నామని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, టిడిపి పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ ఛైర్మన్ హుస్సేన్, పట్టణ మైనార్టీ అద్యక్షులు అతావుల్లా, టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్వేలి - కోడూరు రోడ్డు మార్గం.. ప్రయాణికులకు నరకయాతనం

**చిట్వేలి, జనవరి 3 ప్రభాతవార్త**



చిట్వేలి - కోడూరు ప్రధాన రహదారి ప్రయాణికులు పాలిట నరకంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డుకి ఇరువైపులా భారీ అగాధాలు ఏర్పడి పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. బస్సు, లారీ లాంటి వాహనం ఎదురుగా వస్తే చాలు బైకు నడిపే వ్యక్తి రోడ్డు దిగాల్సిన పరిస్థితి. అట్టి సమయంలోనే అదుపు తప్పి ఆటోలు, స్కూటర్లు ప్రమాదాలబారిన పడుతున్నాయి. మంగళవారం సాయంత్రం నాగవరం పరిధిలో రెండు స్కూటర్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ రహదారిలో ప్రాణాలు కోల్పోయి ఎన్నో కుటుంబాలు కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన పరిస్థితి మనందరికి విధితమే. చదువుల కోసం, ఉద్యోగాల కోసం, ఆసుపత్రుల కోసం, ఇతర దేశాల ప్రయాణం కోసం వాణిజ్య వ్యాపారాల కోసం ఈ మార్గం తప్ప ఇతర ఏ మార్గం లేనేలేదు. పాలకులకు ఎందుకింత చిన్నచూపో కాని..?? కనీసం రోడ్డుకిరువైపులా బారెడు చొప్పున కంకర వేసి, తారు వేస్తే చాలు.. డబుల్ రోడ్డు వేయకపోయినా ప్రయాణం సుఖప్రదమవుతుందని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. కానీ ఇరువైపులా చెరువు మట్టి తోలడం వర్షానికి కరిగిపోయి గుంతలు ఏర్పడడం కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే తప్ప.. ఇది ప్రజా సంక్షేమానికి ఏమాత్రం ఉపయోగకరం కాదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా ప్రజా సంక్షేమం కోసమే పాలకులు ఉన్నారన్న వాస్తవాన్ని గుర్తెరిగి చిట్వేలి - కోడూరు రోడ్డుకు మోక్షం ప్రసాదించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## మదనపల్లెలో విద్యార్థులు వీరంగం

**అమ్మాయికోసం యువకులు మధ్య ఘర్షణ**

**నడిరోడ్డుపై పరుగులు తీసిన జనం : పోలీసులు గాలింపు**

**మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త:**

మదనపల్లె పట్టణంలో జడ్పిహైస్కూల్ ఎదుట మంగళవారం విద్యార్థులు వీరంగం సృష్టించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. ఓ ప్రైవేటుకళాశాలకు చెందిన కొందరు యువకులు ఆగ్రహావేశాలతో ఓ యువకున్ని వెంబడించి, కాళ్ళతో తన్నుతూ కర్రలు, బ్యాట్‌లతో మూకుమ్మడిగా చితకబాదారు. అడ్డువచ్చిన స్థానికులపైన తిరగబడ్డారు. ఆవేశంతో వారిపై కూడా దాడికి యత్నించారు. స్థానికులు భయపడకుండా యువకున్ని రక్షించారు. అనంతరం గాయపడిన అతన్ని ఆటోలో కూర్చుపెట్టి ఆసుపత్రికి తరలించారు. ఇదే సీను తిరిగి మరో యవకునిపై కూడా దాడిచేస్తూ మరికొందరు యవుకులు అరుపులు, కేకలతో తరుముకొంటూ జడ్పిహైస్కూల్‌లోనికి దూరారు. అతన్ని కూడా ఇదే తరహాలో కాళ్ళతో తన్నుదూ, బీరుబాటిళ్ళతో కొట్టుతూ చితకబాదారు. స్కూల్‌లోని ఉపాధ్యాయులు అక్కడికి చేరుకొని యువకులను అడ్డుకున్నారు. అడ్డుకొన్న వారికి చిక్కకుండా పట్టుకునేలోపు పరారయ్యారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు గాయపడిన యువకున్ని పరామర్శించి ఇంటికి పంపారు. అయితే ఇలాంటి దృశ్యాలు ఎప్పుడు చూడలేదంటూ పలువురు చర్చించుకోవడం జరిగింది. యువకులు క్రికెట్ బ్యాట్‌లు, బీరుబాటిళ్ళు నడిరోడ్డుపై పట్టుకొని పరుగెడుతూ యువకులను తరుముతుండడంతో స్థానికులు భయాందోళన చెందారు. వేగంగా వచ్చే వాహనాల కింద పడితపోతారమేనని స్థానికులు భయపడ్డారు. ఇలాంటి విద్యార్థులకు తల్లిదండ్రుల పర్యవేక్షణ, ఉపాధ్యాయుల భయం లేకపోవడంతోనే విద్యార్థులు ఇలా తయారవుతున్నారని పలువురు చర్చించుకోవడం జరిగింది. ఇదంతా ఓ అమ్మాయి విషయంలో యువకుల మధ్య ఇలాంటి ఘర్షనలకు దారితీసినట్లు సమాచారం. వీరిని పోలీసులు పట్టుకునేందుకు గాలిసున్నారు. ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన విద్యార్థులుగా గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా వైకుంఠ ద్వార దర్శనం

వాల్మీకిపురం, జనవరి 3 ప్రభాతవార్త:



పట్టాభిరామాలయంలో వైకుంఠ ఏకా దశి సందర్భంగా మంగళవారం ద్వాదశి రోజున వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు జరిగాయి. వేకువ జామున నుంచి తితిదే ఆధ్వర్యంలో ఆలయంలో ఏర్పాటుచేసిన వైకుంఠ ద్వారం గుండా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, కష్ణమూర్తి, దిశంత్‌కుమార్, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, మాజీ వీపీఓ వివేకానందరెడ్డి, ఆలయ సిబ ంది భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

పీలేరు, జనవరి3 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ రాజ్‌కమల్ ఆదేశాలు మేరకు పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు సేవించుట వలన కలిగే అనారోగ్యాలు పైపీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ వివరించారు. మత్తుపదార్థాలు కలిగి ఉన్నా, అమ్మిన, కొనిన పోలీసు వారు విధించే శిక్షలు వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలు పైన ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పీలేరుప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, సిబ్బంది రాఘ వయ్య, సుధాకర్, సురేష్, గంగామహేశ్వరి, జయభాను పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:



పట్టణంలోని అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్స వం వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల సిబ్బంది సావిత్రిబాయి పూలే చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హెచ్ఎం జయమ్మ మాట్లాడుతూ మన దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు మొదటి పాఠశాల స్థాపించన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొని యాడారు. కార క్రమంలో బోధనా సిబ్బంది ఝాన్సీ, మధులత, సుధారాణి, జానం సుజాత, శ్రీకళ, సౌజన్య, స్వర్ణలత, విజయకుమారి, ఉమామహేశ్వరి, ప్రసన్నలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుని సంపూర్ణమ్మ, అంజమ్మ, శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:



స్థానిక పీలేరు లయన్సుక్లబ్ ప్లాటినం ఆధ్వర్యంలో పేదలకు వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక షఫీ కళ్యాణమండపంలో వృద్దులకు దుప్పట్లు పంపినీ చేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ చలికాలం చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున పేదలకు, వృద్దులకు 40 మందికి దుప్పట్లను పంపినీ చేస్తున్నట్లు ఆయన తెలి పారు. కార్యక్రమంలో సెక్రటరీ ఏకాంతంరెడ్డి, కోశాధికారి షఫీ, సభ్యులు సంజీవ రెడ్డి, శ్రీహరిరెడ్డి, ఫణికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందించండి

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార దర్శ కంగా అందించాలని మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 1వ సచివాలయంలో మండ ల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచిం చారు. సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థులకు 116 మందికి ట్యాబులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి హబీబ్‌బాషా, మండల కన్వీనర్ జగన్‌మోహన్ రెడ్డి, జడ్పీకోఆప్షన్ షఫీ, వైస్ ఎంపీపీలు ఎన్వీ చలపతి, హరిత, మండలకో ఆప్ష న్ రెడ్డిబాషా, ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్ఎం రంగనాథరెడ్డి పాల్గొన్నారు.

## మహిళా లోకానికి ఆదర్శం సావిత్రిబాయి

కడప ఎడ్యుకేషన్, జనవరి 3, ప్రభాతవార్త:



భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీ ఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు పేర్కొన్నారు. 192వ జయంతి పురస్కరించుకొని కడప నగరం లోని శ్రీబాలాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి అందాల్సి న విద్య సమా నత్వం కోసం పూలే దంపతులు ఉద్యమించారన్నారు. దేశంలో మొదటి సారిగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసి ఉపాధ్యాయురాలుగా బోధన కొనసాగించారని కొనియా డారు. పీడీఎస్‌యూ నగర నాయకులు రాజేష్, లలిత, జ్యోతి, తేజస్విని, అమృత, ప్రసన్న, పవన్, సంపత్, అర్షద్ పాల్గొన్నారు.

## సమ్మేటీవ్ అసెస్మెంట్-1 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 3, ప్రభాతవార్త:

అన్ని యాజమాన్యాలు ప్రశాంతంగా సమ్మేటీవ్ పరీక్షలు నిర్వహించాలని సీఆర్‌పీలు సకాలంలో పాఠశాలకు తగి నన్ని ప్రశ్నా పత్రాలను అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి చెప్పలి దేవరాజు ఆదేశించారు. ఈనెల 4వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెగ్యులర్ సబ్జెక్టులు, ఎస్ఏ1 పరీక్షలు ప్రతి విద్యార్థికి తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రశ్నాపత్రం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో ఎస్-1 పరీక్ష పత్రాల భద్రత, సపరేటింగ్, డిస్ట్రిబ్యూషన్ చేస్తున్న సీఆర్‌పీలకు సూచనలు చేశారు. కార్యక్రమం లో కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, డీసీఈబీ సిబ్బంది ప్రసాద్, సీఆర్‌పీలు కడప మండల వనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలో వసతులు కల్పించాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 3, ప్రభాతవార్త:

ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కడప కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయరామరాజుకు ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ మాట్లాడుతూ కడప నగరంలోని రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో విద్యార్థులు అధికంగా ఉన్న విద్యను అందించే ఉపాధ్యాయులు లేరన్నారు. అలాగే నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతుండడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఉపాధ్యాయులను, నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరి, రామ్మోహన్‌రెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు

కడప ఎడ్యుకేషన్, జనవరి 3, ప్రభాతవార్త:




కడప నగరంలోని ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలలో జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నేషనల్ ఫెడ రేషన్ ఆఫ్ ది బ్లైండ్ సంస్థ సహకారంతో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జనవరి 4న లూయిస్ బ్రెయిలీ పుట్టిన రోజు సందర్భంగా అంధ విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపే విధంగా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాల ద్వారా ఉన్నతికి పాటుపడుతుందని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణకిశోర్ తెలిపారు.కడప నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి అంధ విద్యార్థుల క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు వారికి అవసరమైన వివిధ రకాల వసతులు కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ సభ్యులు మనోజ్‌కుమార్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వెంకటరమణ మరియు ఉపాధ్యా యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారుల ధ్రువపత్రాలు పరిశీలన



జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండల పరిధిలోని సున్నపురాళ్ల పల్లె గ్రామంలో మంగళ వారం ఉదయం ఏపీ హై గ్రేడ్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం భూములు కోల్పో యిన బాధితులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు లబ్ధిదారుల ధ్రువపత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా 136 మంది లబ్ధిదారులు రికార్డులు పరిశీలనలో ఉన్నట్లు, భూములు కోల్పోయిన వారి జాబితాలో నిజమైన లబ్ధిదారుల ధ్రువ పత్రాలు ఉన్నట్లు జమ్మలమడుగు పట్టణ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దర్బన్ జహీరుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నపురాళ్లపల్లె గ్రామ వీఆర్వో ఓబులేసు, విలేజ్ సర్వేయర్ మాధురి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:

స్థానిక గర్ల్స్ జూనియర్ కాలేజీలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయం తి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజు ఆమె చేసి సేవలను కొని యాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో పవన్‌కుమార్‌కు బంగారు పతకం

కమలాపురం, జనవరి 3, ప్రభాతవార్త:



కమలాపురం సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ ఆర్ఎం డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థి పవన్‌కుమార్ గత నెల 28న బెంగళూరులోని ఇంటర్నేషనల్ స్కూలులో నిర్వహించిన మూడో ఓపెన్ ఇంటర్నేష నల్ తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో మొదటి విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధిం చాడు. ఈ విద్యార్థిని కళాశాల ప్రధానాచార్యులు రాజగోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.కృష్ణ, తైక్వాండో మాస్టర్ సుమన్, పీడీ నరహరి అభినందనలు తెలిపారు.

## కమలాపురంలో ఇదేం కర్మ రాష్ట్రానికి

కమలాపురం, జనవరి 3, ప్రభాతవార్త:

మంగళవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు 2వ వార్డులో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో భంగా తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయా లు తెలుసుకున్నారు. పార్టీ నిర్దేశిం చిన 9261292612 నంబరుకు మిస్డ్‌కాల్ ఇప్పించి తెదేపాకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, దివాకర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తెదేపా కాపు సామాజికవర్గ కార్యదర్శి దాది రామయ్య, రాఘవరెడ్డి, అన్వర్ బాషా, ఐటీడీపీ అబ్దుల్ నబీ, నరసింహా, మండల టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లపై వాస్తవాలు చెప్పండి సీఎం గారూ...

చాపాడు జనవరి 03, ప్రభాతవార్త



వాస్తవాలను దాచి పెట్టి ఒకే అబద్ధాన్ని పదేపదే ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయ డం ప్రభుత్వానికి తగదని తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ అధికార ప్రతినిధి శేఖర్ రెడ్డిఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన నాటికి ఏపీలో 35 లక్షల పింఛన్లు ఉండేవని. వృద్ధులకు, వితంతువులకు , 200 రూపాయల పింఛను. దివ్యాంగులకు 500 రూపాయల పింఛను టిడిపి ప్రభుత్వ హయాంలో మాట ప్రకారం ఇవ్వడం జరిగిందన్నారు. 2019లో రెండు లక్షల పింఛన్లను పెంచుతూ పోయి వృద్ధులకు 2000 పెంచడం జరిగిందన్నారు. అధికారంలోకి వస్తే 3000 ఇస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకొని నాలుగు సంవత్సరాలకు గాను కేవలం 750 రూపాయల్ను మాత్రమే పెంచి దానిని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు మాని 3000 పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:



జేఎన్‌టీయూఏ వారు ఇటీవల విడుదల చేసిన 1 బీటెక్ సెకెండ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగానికి చెందిన చంద్రకళ 86.33 శాతం, వసంత 86.11శాతం, ఈఈఈలో గురుసుప్రియ 85.56శాతం, ఈసీఈలో సునీత 87.67శాతం, ప్రియాతి 87.44శాతం, ప్రవీణ 85శాతం, సీఎస్‌సీ నందు వాసంతి 88.33 శాతం, స్వాతి 86.44శాతం, సుమతి 84.69శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించు కున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రెడ్డి తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం మోడల్ స్కూల్లో మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి అందరికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కండక్టర్ నుంచి కలెక్టర్ వరకు అన్ని రంగాల్లో మహిళలు పెద్దపీట వేస్తున్నారని ఎంతో మంది న్యాయ, పోలీసు శాఖల్లో గొప్ప కీర్తిప్రతిష్టలు సంపాదించుకుంటున్నారని తెలిపారు. అప్పటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని ప్రస్తుతం రాష్ట్రపతి ముర్ము ద్రౌపతి కింది నుంచి పై స్థాయికి ఎదిగారని ఆమెను కొనియాడారు కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ మహిళా అధ్యాపకులు జమ్రుద్ బేగం సుజాత, శ్రీకళ, విజయ, శివశంకర్‌రెడ్డి, నిత్య పూజయ్య, సుధాకర్, శ్రీనివాసులు, ఆసిఫా బేగం, సుమియా, ప్రసాద్, భారతి, మురళీ నాయక్, అరుణకుమారి పాల్గొన్నారు.

## వేమన జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియజేయాలి

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:



యోగివేమన జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియాని రిటైర్డ్ డిప్యూటీ డీఈవో నాగమునిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె ఎంఆర్‌సీ భవనం నందు యోగివేమన జీవిత చరిత్ర పుస్తకాలను ఆయన ఎంఈవో చక్రా నాయక్ అందజేశారు. మండలంలోని ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థికి వేమన పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. కడప జిల్లాలో జన్మించిన యోగి వేమన దేశ చరిత్రలోనే గొప్ప పద్యభాగం కలిగిన వ్యక్తిని ఆయన పద్యాలు ప్రతి తరం విద్యార్థికి తెలియాలని ఆయన అన్నారు. నేటికీ ప్రతి రోజు యోగివేమన పద్యాలు అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని ఈ పద్యాలు ప్రతి విద్యార్థి పఠించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూట రాష్ట్ర విద్యా సమీక్ష విభాగం కన్వీనర్‌గా షాబుద్దీన్

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:



రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఏపీ (రూట ఏపీ) విద్యా సమీక్ష విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా కడప నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు షేక్ షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాబుద్దీన్ ఉర్దూ పాఠ్యపుస్తకాల, ఉపాధ్యాయ కరదీపిక లు రచయితగా విశేష కృషి చేస్తున్నారని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లయన్ ఇమాం బాషా సయ్యద్ ఇక్బాల్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఫైరోజ్ బాషాలు అభినందించారు. ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ ఉర్దూ విద్యాభివృద్ధికి రూట సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## గ్రామాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

దువ్వూరు, జనవరి 3, ప్రభాతవార్త:



గ్రామాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్యసిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సమీరా, డా.సురేష్‌బాబులు అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీ నందు ఆశా, ఆరోగ్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకాల ఆవశ్యకత, కుటుంబ డాక్టర్ విధానం, గర్భవతుల నమోదు, ప్రధానమంత్రి మాతృత్వ వందన కార్యక్రమం, మాతా శిశు మరణాలను అరికట్టడం, అంటు వ్యాధుల నియంత్రణ తదితర ప్రభుత్వ వైద్య కార్యక్రమా లపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేలా చూడా లన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో విజయకుమారి, ఆశా నోడల్ అధికారి మేరీ సువర్ణ, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీధర్, మునిస్వామిలు పాల్గొన్నారు.

## డీజిల్ ట్యాంకర్ బోల్తా - తప్పిన ప్రమాదం

దువ్వూరు, జనవరి 3, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారి జిల్లెల్ల గ్రామ సమీపం లో మంగళవారం డీజిల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. కడప నుంచి నంద్యాలకు వెళ్లే డీజిల్ ట్యాంకర్ జిల్లెల్ల గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ట్యాంకర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బోల్తా పడగానే డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం తరలించారు. పలుచోట్ల ట్యాంకర్ లీకేజీ కావడంతో సమీప గ్రామాల ప్రజలు డీజిల్ తీసు కెళ్లారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ట్యాంకర్ లోని డీజిల్ తీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు అక్కడే అగ్నిమాపక యంత్రాన్ని ఉంచారు. ఘటనా స్థలాన్ని రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డిలు పరిశీలించారు.

## సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

దువ్వూరు, జనవరి 3, ప్రభాతవార్త:




స్థానిక తెలుగు గంగ బంగ్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతి రావుపూలే సతీమణి సావిత్రి బాయి పూలే 192వ జయంతి వేడుకలను బహు జన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను కొనియాడారు. 150 సంవత్సరాల క్రితం అగ్రవర్ణ ఆధిపత్య పోరులో జ్యోతి రావు తన భార్య సావిత్రిబాయికి విద్య నేర్పించి మహిళా మొదటి గురువుగా అనేక మందికి సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఎస్‌ఈ నాయకులు జయరాం, లక్ష్మయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## హజ్‌హౌస్ పరిసరాలు శుభ్రపరిచి కేర్ టేకర్‌ను నియమించాలి

– కలెక్టర్‌ను కలిసిన సంఘ సేవకులు సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జనవరి 3, ప్రభాతవార్త:



హజ్‌హౌస్‌ను అసాంఘిక కార్యకలా పాల నుంచి కాపాడి పరిసరాలు శుభ్ర పరిచి వినియోగంలోకి తేవాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కరోనా కష్టకాలంలో కోవిడ్ సెంటర్‌గా ఉపయోగపడిన హజ్‌హౌస్‌ను ఇంత వరకు పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. హజ్‌హౌస్ నలువైపులా పిచ్చి మొక్కలు కంప చెట్లతో దారుణంగా ఉందని అసాంఘిక కార్యకలాపాలకు, విష పురుగులకు అడ్డాగా ఉందని, రూ.30 కోట్లు ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ముస్లిం మైనార్టీల మనోభావాలు భంగం కలగకుండా హౌస్‌ను శుభ్రపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన కలెక్టరు విజయరామరాజు హజ్‌హౌస్ పరిసరాలు శుభ్రపరిచి పిచ్చిమొక్కలు తొలగించాలని మైనార్టీ వెల్ఫేర్‌మెంట్‌కు ఆయన సిఫారసు చేశారు. పరిసరాలు పరిశుభ్రతకు బడ్జెట్ కేటాయించేందుకు కృషి చేస్తామని, డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి వెంటనే ఫైల్ పంపించమని ఫోన్ చేశారు. సీఎం దృష్టికి వెంటనే తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. బడ్జెట్ వచ్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

## పేదలకు భూములు పంచి పెట్టాలి : సీపీఐ



ములకల చెరువు, జనవరి 3, ప్రభాతవార్త:

ములకల చెరువు పేదలకు భూములు పంచాలని సీపీఐ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయ కులు మాట్లాడుతూ స్థానిక సమస్యలు భూ సమస్యలపైన మండలంలో ప్రభుత్వ భూములు అగ్రికల్చర్ ల్యాండ్ ప్రభుత్వం 8వ విడత భూమి పంపిణీ చేపట్టి పేదలకు పట్టాలు ఇవ్వాలని, 8వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు, బలహీన వర్గాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూమి పంపిణీ చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, జిల్లా సహాయ కార్యదర్శి మురళీ, మండల టౌన్ సెక్రటరీ ఆనంద్, మండల సెక్రటరీ అంజనప్ప, జయకర్, వేమనారాయణ, రెడ్డప్ప, శివమ్మ, శివన్న, అంజనమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

## కెనెరా బ్యాంక్‌లో చోరీ

జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:



కెనెరా బ్యాంక్‌లో సోమవారం రాత్రి చోరీ జరిగినట్లు జమ్మలమడుగు అర్బన్ సీఐ సదా శివయ్య తెలిపారు. కెనెరా బ్యాంకులో నగదు కానీ బంగారు కానీ అపహరణకు గురి కాలేదని మేనేజర్ తెలిపారు. రెండు కంప్యూటర్లు మాత్రమే అపహ రణకు గురైనట్లు ఆయన వివరించారు. ఈ మేరకు డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. పూర్తి వివరాలు సేకరించి దొంగలను అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు.

## నా జన్మభూమి కోసం ప్రాణాలర్పిస్తా

తంబళ్లపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గంలో పుట్టి ఇక్కడే పెరిగి మదనపల్లి బీటీ కాలేజీలో మహామహులు చదువుకున్న మేధావులు అడుగు జాడల్లో నడిచా.. రాజకీయంగా ఒడిదుడుకులు ఉన్నా గెలుపు కాదు నేను పుట్టిన గడ్డతోపాటు దివంగత స్వాతంత్ర్య సమరయోధులు స్ఫూర్తితో నేను నేడు ప్రజల ముందుకు వెళ్తున్నా వారి ఆశీర్వాదమే శ్రీరామరక్ష అని చల్లపల్లి నరసింహారెడ్డి అన్నారు. మంగళ వారం ఆత్మీయ పలకరింపు యాత్రలో భాగంగా ముద్దలదొడ్డి, కోసువారిపల్లె పంచాయతీలో ఆయన ముమ్మరంగా పర్యటించారు. పాతికేళ్లుగా మీ కోసం మీ మనిషిఆ మీ చుట్టూ చక్కర్లు కొడుతున్నా ఒక్క సారి మన మనిషిగా మీ మనిషిగా ఒక్క అవకాశం ఇవ్వండి నేను తంబళ్లపల్లె వ్యక్తిగా చదువుకునే రోజుల్లో మదనపల్లి కాలేజీలో స్టూడెంట్ లీడర్‌గా గెలిచా, అనంతరం వెంకయ్యనాయుడు ఆదేశాలతో స్వచ్ఛమైన తెలుగు రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పోరాం చేస్తున్నా అందరూ దీవించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రామస్వామిరెడ్డి, శంకర్ రెడ్డి, మండలంలోని నాయకులు, మహిళలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## చదువుల తల్లి సావిత్రిభాయి పూలే




బ్రహ్మంగారి మఠం, జనవరి 03 ప్రభాతవార్త :

చదువుల తల్లి సావిత్రిభాయి పూలే విద్యార్థులకు ఆదర్శనీయం అని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివెల రాజశేఖర్, యర్రంపల్లె అజయ్ పేర్కొ న్నారు. ఎస్సీ బాలికల హాస్టల్ నందు సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బాలికల వసతిగృహం వార్డన్లు విజయమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు పంపిణీ విజయవంతం చేయాలి : ఎంపిడిఓ

బద్వేలు రూరల్, జనవరి 03 ప్రభాతవార్త :

కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని నిరుపేదలకు పింఛన్ పంపిణీ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలనే ఉద్దేశ్యంతో మండల అభివృద్ధి అధికారి రామ కృష్ణయ్య ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి నేడు జరగబోయే కార్యక్రమానికి సర్పంచ్‌ల సహకారం అందించాలన్నారు. వైఎస్సార్ పింఛన్ కానుక, పింఛన్ పెంపుదల వారోత్సవాలు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు, పంచాయతీ పరిధిలోని పలువురు నూతనంగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు ఉత్తర్వులు, పింఛన్ పాసు బుక్కులను అందించాలని ఎంపీడీవో రామకృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు తగు సూచనలు తప్పక పాటించాలని, మండల పరిధిలో నిర్వహించే వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## ఇమడాపురంలో పంట కోత ప్రయోగం



బద్వేలు రూరల్, జనవరి 03 ప్రభాతవార్త :

మండల పరిధిలోని గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పంట కోత విధానంపై అవగాహన కార్యక్రమం చేపట్టి వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత పంట బీమా పథకాలు, ఇ-క్రాప్ మరియు రబీ పంట కాలానికి అమలవు తున్న పథకాలను పంట నమోదు కార్యక్రమం ద్వారా రైతులు పొందవచ్చని, రైతులకు రావలసిన సదుపాయాలు రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్నటువంటి వ్యవసాయ సిబ్బంది పలు అంశాలపై రైతులకు సూచించి వారికి ఖరీఫ్, రబీ పంట కాలానికి అమలవుతున్న పథకాలపై వివరించి పంట నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, జిల్లా కో ఆర్డినేటర్ సునీల్, మండల ఫీల్డ్ సూపర్‌వైజర్ సందీప్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు

### గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**



రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 26వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి వార్డులో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నవరత్న పథకాల బుక్‌లెట్‌లను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, వసీం అక్రం, శారదారెడ్డి, కరీముల్లా, మేస్త్రీ శ్రీనివాసులు, సుగుణ, నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, డాక్టర్ అనీల్ కుమార్‌రెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, చంద్రశేఖర్ నాయుడు, భార్గవి పాల్గొన్నారు.

## ప్రతి స్టేజ్ వద్ద ఆర్టీసి బస్సు ఆపుతాం

### వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**



ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతి స్టేజ్ వద్ద ఆర్టీసి బస్సును ఆపడం జరుగుతుందని వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా హార్స్‌లీ హిల్స్‌కు నడిపిన బస్సు సర్వీసుల్లో ఈపికె 79.74 వచ్చిందన్నారు. ఆర్టీసికి వచ్చిన ఆదాయం పట్ల ఉద్యోగులను అభినందించారు. ఇదే స్ఫూర్తితోనే అందరూ పనిచేయాలని సూచించారు. డ్రైవర్లు సమయపాలన పాటించి ప్రతి స్టేజ్ వద్ద బస్సులను ఆపి ప్రయాణీకులను, విద్యార్థులను సమయానికి గమ్యస్థలానికి చేర్చాలన్నారు. ప్రయాణీకుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. గ్యారేజ్ సిబ్బంది కండీషన్‌లో ఉన్న బస్సులను సర్వీసులకు ఇవ్వాలన్నారు. ఈపికే నందు రీజనల్ నందు మొదటిస్థానం, కెఎంపిఎల్‌నందు రీజన్ నందు రెండవ స్థానం వచ్చిందన్నారు. ఈనెలలో ఆర్టీసి సంస్థకు మరింత ఆదాయం వచ్చేలా ఆదరించాలని ఆయన కోరారు.

## పలుచోట్ల సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**



మహిళల్లో చైతన్యం తీసుకు రావటానికి పోరాటం చేసిన సావిత్రి బాయిపూలే 192వ జయంతిని మంగళవారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. వీసీకే పార్టీ, బాస్ నాయకులు సంయుక్తంగా బాస్ కార్యాలయం వద్ద సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నీరుగట్టురమణ, మనోహర్‌రెడ్డి, రవి శంకర్, రెడ్డప్ప, శ్రీనివాసులు, క్రిష్ణ పాల్గొన్నారు. వీఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**



రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులు, షెఫర్డ్ ఇండియా ఇంటర్‌నేషనల్ ఏపి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులను సన్మానించారు. మంగళవారం కురబ సంఘం కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన కురబసంఘం నాయకులు కలసి రెండవ సారి జబ్బల శ్రీనివాసులు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, నియోజకవర్గాల్లో కమిటీలు వేయాలని సూచించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కుప్పం నుంచి పర్యటన ప్రారంభించి కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు.

## చీకులగుట్ట ప్రజలకు దారి సౌకర్యం కల్పించాలి


### కమీషనర్‌కు సిపిఎం నాయకులు వినతి

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**

పట్టణంలోని చీకులగుట్ట నమాజ్‌కట్ట సమీప ప్రజలకు దారి సౌకర్యం కల్పించాలని మంగళవారం మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విజయ నగర్ కాలనీ చీకులగుట్టలో నివాసం ఉంటున్న 50కుటుంబాల ప్రజలకు దారి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్ళుగా నివాసాలు ఉంటున్నా వీరికి దారి సమస్య ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అత్యవసర సమయాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి దారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, రెడ్డప్ప, బాగ్యమ్మ, గంగా, జయపాల్, తులసమ్మ, రమణమ్మ, రాధిక పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌చే ఉచిత వైద్యశిబిరం

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ అభయచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సర్వీస ఛైర్మెన్ కౌన్సిలర్ గిరాజా సాయి శేఖర్ రెడ్డి, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం జరిగింది. పలు వురికి వైద్యచికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా బిపి, షుగర్‌లను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు రాజభవన్‌రాజ, సుబ్రమణ్యం, నాయుడు, మహేంద్ర పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న మహిళను జిల్లా బహిష్కరణ

**మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త:**

సారా కేసులో పలుమార్లు పట్టుబడిన ఓమహిళను జిల్లా బహిష్కరణ చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. పట్టణంలోని బాబుకాలనీకి చెందిన శ్రీరాములనాయక్ భార్య సాలమ్మ సారావిక్రయాలు కొనసాగిస్తు పలుమార్లు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా నుంచి బహిష్కిరిస్తున్నట్లు ఎస్ఐ నోటీసలు అందజేశారు. ఈమె రెండు నెలల పాటు జిల్లాలో ఉండరాదని ఎస్ఐ సూచించారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం

**మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త:**

కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మదనపల్లెలో జరిగింది. పోలీసుల కేథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన సతీష్ 25కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతను కుటుంబ కలహాలతో ఉదయం సూపర్ వాస్మాల్ తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డాడ. గమనించిన కుటుంబసభ్యులు ఇతన్ని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రీసర్వేలు : ఆర్‌డిఓ

**కలికిరి, జనవరి 3 ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి జగనన్న శాశ్వత భూహక్కు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి అన్నారు. మంగళవారం మండలంలోని గుట్టపాళ్యం పంచాయితీ ఆర్డీఓ పర్యటించారు. గ్రామానికి చెందిన రైతు కమలాకర్ తమ భూమిని కన్వర్షన్‌కు ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. దీంతో ఆభూమిని ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామాలలో రైతుల భూములను రీసర్వే చేసి జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను రైతులకు అందించడం జరుగుతుం దన్నారు. రీసర్వేకి అధికారులకు రైతులు సహకరించాలని ఆర్డీఓ కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, ఆర్ఐ చాణిక్య, విఆర్‌ఓలు కదిరప్ప, విశ్వనాథ్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో రోగాలు దూరం

**కలికిరి, జనవరి 3 ప్రభాతవార్త:**



ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటురోగాలు దూరం అవుతాయని మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి తిమ్మారెడ్డిలు గ్రామస్థులకు సూచించారు. డిపిఓ ధనలక్ష్మి ఆదేశాల మేరకు పంచాయితీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం పంచాయితీలోని బోడిరెడ్డిగారిపల్లెలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి వీధులను శుభ్రపరచి, పేడదిబ్బలు తొలగించి స్ప్రే చేయించారు. అనం తరం పరిశుభ్రతపైన అంటురోగాలు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## ఆలయానికి మైక్‌సెట్ వితరణ

**కలికిరి, జనవరి 3 ప్రభాతవార్త:**

మండలంలోని కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని పెద్ద ఎల్లంపల్లి బస్‌స్టాప్ వద్ద నూతనంగా నిర్మించిన అభయ ఆంజ నేయస్వామి ఆలయానికి దాత అంబటి రంగయ్య మైక్‌సెట్ వితరణ చేశారు. తమ గ్రామంలో అభయ ఆంజ నేయస్వామి ఆలయం నిర్మించడం శుభపరిణామం అన్నారు. అభయ ఆంజనేయ స్వామి భక్తుడిగా తాను ఆలయానికి సహకరించా లన్న ఆశయంతో ఆలయానికి మైక్‌సెట్, గంట తనవంతు సాయంగా అందించినట్లు దాత పేర్కొన్నారు. ఆలయానికి సుమారు రూ.13వేలు విలువచేసే వస్తువులు విరాళంగా అందించడంతో స్థానికులు, పలువురు పెద్దలు దాత రంగయ్యను అభినందించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

**రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త:**



సావిత్రిబాయ్ పూలే జయంతి 192వ వేడుకలు ఘనంగా మండలంలో నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా తూర్పు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిపి కుసుమ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన కట్టుబాట్లుతో సతమత మౌతున్న తరుణంలనో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అనగారిన వర్గాలకు విద్యనందించిన ఘనత సావిత్రి బాయిపూలేకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, ప్రధానోపాధ్యాయులు హేమలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు చెక్

### ముళ్ళకంపలు తొలగింపులో ఎస్ఐ ప్రత్యేక చొరవ

**రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త:**



మండలంలోని కుదురు చీమనపల్లెకు సమీపాన ఉమొండివాని తోపులో ఎస్ఐ రవీంద్రబాబు ముళ్ళకంపలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. మంగళవారం స్థానిక విలేకర్లతో ఎస్ఐ మాట్లాడుతూ ఈతోపులో ఇప్పటికే పలు హత్యలు, ఆత్మహత్యలు, అసాంఘీక కార్యకలాపాలు అధికంగా జరుగుతుండడం, దీనిపై స్థానికులు పలుసార్లు ఫిర్యాదులు చేయడంతో ముళ్ళకంపలు, పొదలను, ఏపుగా పెరిగిన చెట్లను, జేసిబితో తొలగించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ గుబురు గుబురుగా చెట్లు ఉండడంతో మందుప్రియులు అధికంగా మద్యం సేవించి, పేకాట ఆడడం ఇతరత్రా కార్యక్రమాలకు యువత పాల్పడుతున్నారంటూ ఇదే ఒక అడ్డాగా మారిందని తెలిపడంతో ఇలాంటి కార్యక్రమాలు జరగ కూడదన్న ఉద్దేశ్యంతోనే చెట్లను తొలగిస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

## నిమ్మనపల్లెలో ఆర్డీఓ మురళి


**నిమ్మనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:**



వ్యవసాయక భూమి కన్వర్షన్ కోసం మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి మంగళవారం నిమ్మనపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా భూమిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న శాశ్వత భూహక్కు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్. మురళి అన్నారు. గ్రామాలలో రైతుల భూములను రీ సర్వే చేసి జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. రీ సర్వేకి అధికారులకు రైతులు సహకరించాలని ఆర్డీఓ కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ మంజుల, ఆర్ఐ రామ్‌ప్రకాష్, సర్వేయర్ మురళి, విఆర్ఓ రజనీకాంత్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయిపూలే 192వ జయంతి

**పీలేరుస్టాఫ్ రిపోర్టర్ః జనవరి 3 ప్రభాతవార్తః**



బాస్ సేన ఆద్వర్యంలో పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు యర్రబల్లె మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు మహిళలతో కలిసి ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాలమహారాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణీకుమార్, మహేష్‌యాదవ్, విజయ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో దళిత నాయకులు గురునాథ బాస్ నాయకులు నాగేంద్ర, కేశవ, భువన ప్రసాద్, గోవిందప్ప, రాధ, లీలావతి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీ కొని యువకునికి గాయాలు

**మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త:**

ద్విచక్రవాహనం ఢీ కొని ఓ యువకుడు గాయపడిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. చిత్తూరుకు చెందిన కళ్యాణ్(27) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంలో బయలుదేరి మదనపల్లెకు వచ్చాడు. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో వెలుతుండగా ఎదురుగా మరో ద్విచక్రవాహనం ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కళ్యాణ్ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతన్ని జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు.

## జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**కడప ఏడురోడ్లు, జనవరి 3, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రం లో అందరికీ ఇల్లు నిర్మాణం పేరుతో చేప ట్టిన జగనన్న కాలనీల్లో మౌలిక సదు పాయాలు కల్పించి, ఇంటి నిర్మాణ వ్యయాన్ని పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.1.80 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సీపీఐ చేపట్టిన రాష్ట్రవ్యాప్త దశల వారీ పోరాటాన్ని జయ ప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పన, నిర్మాణ అవసరమైన సామగ్రి ధరల పెరుగుదల ప్రభావంతో లబ్ది దారులు తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సమితి సభ్యులు ఓబయ్య, సావంత్ సుధాకర్, బాలు, వలరాజు, మైనుద్దీన్, అశోక్ పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా సభకు కడప కవులకు ఆహ్వానం

**కడప ఏడురోడ్లు, జనవరి 3, ప్రభాతవార్త:**



దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి చెందిన అనంతపురం జిల్లా పెనుగొండలో వెలసిన హజరత్ బాబా ఫక్రుద్దీన్ సాహెబ్ గారి ఉరుసు సందర్భంగా ఈనెల 4వ తేదీ జరగబోవు కార్యక్రమాల్లో భాగంగా జాతీయ సమైక్యత ఉత్సవం మరియు బహు భాషా కవి సమ్మేళనానికి కడపకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, హాజీనజీర్ అహ్మద్, ప్రముఖ కవులు జనాబ్ సయ్యద్‌ఖాన్, డాక్టర్ అప్సర్‌ఖాన్, అతాహర్లకు ఆహ్వానం అందింది. పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా తాజ్ బాబా ప్రత్యేక ప్రతినిధి అర్షద్ ఇక్బాల్ ఖాదిరి ద్వారా ఆహ్వాన పత్రాలు అందాయి.

## భావితరాల కోసమే మహనీయుల త్యాగం

**కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త:**



సావిత్రిబాయి పూలే ఆదర్శ జీవితాన్ని పూర్తిగా తీసుకొని సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు రాణించాలని బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసాకోదండ రామ్ ఆకాంక్షించారు. మంగళవారం కడపలోని రాజు హైస్కూల్‌లో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలప్యాడ్లు, జామెట్రిక్ బాక్సులు, ఇతర విద్యార్థులకు నోటు పుస్తకాలను, కలర్ పెన్సిళ్లను పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్య క్షులు మాసా కోదండరామ్, కరస్పాండెంట్ పార్వతమ్మ, హెడ్మాస్టర్ బొజ్జా ఓబయ్య యాదవ్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రెడ్డయ్య యాదవ్ మాట్లా డారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పార్వతమ్మ, హెడ్మాస్టర్ బొజ్జా ఓబయ్య యాదవ్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రెడ్డయ్య యాదవ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు పీర్ల గంగాధర్ యాదవ్, బీసీ నాయకులు రమేష్, వెంకటేష్, సురేంద్ర, ఆంజ నేయులు, వరలక్ష్మి, మహేశ్వరి, స్వప్న, జబీనా, హిమబిందు, శాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**కడప కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త:**



రక్షణ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు చైతల్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మాసాపేటలోని రక్షణ కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌కుమార్, వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ షబ్బీర్, సీజేపీ ఫౌండేషన్ అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.

**బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ....**

సావిత్రిబాయి పూలే జయంతిని ఆ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ నేతలు బంగారు నాగయ్య యాదవ్, సిందే రవిచంద్ర, శివ యాదవ్, మధుసూదన్, పస్తం అంజి, త్రివిక్రం, గంగయ్య, నారాయణమ్మ, జయశ్రీ, జయలక్ష్మి పాల్గొన్నారు.

## కూలీలకు పనులు కల్పించండి : ఏపీడీ


**కేవి.పల్లె, జనవరి 3 ప్రభాతవార్తః**



మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించవల సిందిగా ఏపీడీ మధుబాబు కోరారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు కూలీలకు పనులు కల్పించడంలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించాలని కోరారు. తిమ్మాపురం, మఠంపల్లె, మహల్‌రాజుపల్లె గ్రామ పంచాయతీలలో కొత్తగా మంజూరైన పనులను పరిశీలించారు. కార్య క్రమంలో జేఈ జవి.రమణ, ఏపీఓ అంజనప్ప పాల్గొన్నారు.

## ఆశ లకు సమవస్త్రాలు పంపిణీ

**కేవి.పల్లె, జనవరి 3 ప్రభాతవార్తః**



ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి ఆరోగ్య కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారికి లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆశ కార్యకర్తలదేనని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశుసంరక్షణ సేవలు, వ్యాధి నిరోదక టీకాలు కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కుటుంబ వైద్యుల విధానం విషయాలపై ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కిల్కారి పేరుతో కేంద్ర ప్రభుత్వం గర్భవతుల, తల్లుకు ఐవీఆర్‌యస్ విధానం ఆడియో కాల్స్ ద్వారా వారి ఆరోగ్య సంరక్షణ గురించి తెలియజేసే ఏర్పాటుచేశారని కార్యక్రమంలోడాక్టర్ రేష్మ, భాగ్యలక్ష్మి, కష్ణమ్మ, రమాదేవి, పురుషోత్తం, చెన్నమ్మ, గిరిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

**వాల్మీకిపురం, జనవరి 3 ప్రభాతవార్తః**



మానవసేవయే మాధవసేవ అని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. పీలేరు పట్టణానికి చెందిన వెంకటరమణారెడ్డి వాల్మీకిపురంలో నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. మంగళవారం స్థానిక కొత్తపేట విధిలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పీలేరు వైస్ ఎంపీపీ రైల్వే చలపతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే రూ.లక్ష నగదును వెంకటరమణారెడ్డి అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజంలో మనం చేసే సేవా కార్య క్రమాలే మనకు ఆత్మసంతప్తిని ఇస్తాయన్నారు. కార్యక్రమంలో పీలేరు పట్టణానికి చెందిన వైకాపా నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల పేరుతో పెన్షన్లు తొలగించడం సరికాదు

### టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్



రాష్ట్రంలోని వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్లను నిబంధనల పేరుతో తొలగించే ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పేర్కొ న్నారు ఈ సందర్భంగా మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో ఎండిఓకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం అధి కారంలో ఉన్న పేద ప్రజలకు ఇస్తున్న పింఛన్లను వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో తొలగించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు పింఛన్లను రద్దు చేస్తూ జారీచేసిన నోటీసులు తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బాధితులతో ఏకమై ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో కడప పార్లమెంటరీ బీసీ సెల్ కార్య నిర్వా హక కార్యదర్శి పి ఎస్ ఎస్ సుబ్బరాజు, ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మి నరసింహ, నందమూరి యువసేవ సమితి అధ్యక్షుడు గోమేదికం సుదర్శన్, కార్య వర్గ సభ్యులు మచ్చా నాగభూషణం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీరామ్ బాలరాజు, సీనియర్ టిడిపి నాయకులు నంగనూరు పల్లెగురప్ప యాదవ్, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి మహేష్ కుమార్, మౌలాలి పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన చల్లా రాజగోపాల్

**ప్రొద్దుటూరు జనవరి 3, ప్రభాతవార్త**



రాష్ట్ర సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను స్థానిక కార్యా లయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలోని బీసీలంతా కలిసికట్టుగా ఉండాలని బీసీలు రాజ్యాధి కారం సాధించేంత వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పేర్కొ న్నారు. బిసి నేతలు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ బీసీలకు అండగా నిలుస్తున్న చల్లా రాజగోపాల్‌ను అభినం దించారు. బీసీల కై పోరాటం చేస్తున్న ఆయనను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాదాసు మురళి రామచంద్ర రాజు చల్లా రవి దుబ్బరాజు విశ్వనాథ్ నాగేష్ రామ య్య గౌడ్‌గోడ ప్రసాద్ యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి ఆరవేటి పల్లి శ్రీనివాసులు రమణ ఎస్ మల్లికార్జున భాస్కర్ గౌడ్ అన్వర్ పాల్గొన్నారు.

## మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

**ప్రొద్దుటూరు జనవరి 3, ప్రభాతవార్త**



సమాజంలో అణగారిన వర్గాలలో విజ్ఞాన జ్యోతిని వెలిగించాలన్న సంకల్పంతో నిరక్షరాస్యతను తరిమిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే అని ఆమె నేటి మహిళలకు ఆదర్శమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ కొనియాడారు జనవరి 3 మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటా నికి పూలమాలలు వేసి స్థానిక బీసీ నాయకులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళలకు మొదటి పాఠశాలను స్థాపించి ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తిగా మహిళలకు ఆదర్శంగా నిలిచిన మహాశక్తిగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో బీసీ నేతలు మాదాసు మురళి రామచంద్ర రాజు చల్లా రవి సుబ్బరాజు విశ్వనాథ్ నాగేష్ రామయ్యగౌడ్ బోడె ప్రసాద్ యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రమణ, ఎస్ మల్లికార్జున అన్వర్ పాల్గొన్నారు.

## ప్రజలపై అటవీ అధికారి జులుం సహించం : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు జనవరి 3, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణం ఎర్రగుంట్ల రోడ్డులోని నేషనల్ ఎకోపార్క్‌కు ఆహ్లాదకరమైన వాతావరణం వ్యాయామం కొరకు వెళ్లే ప్రజలపై అటవీ శాఖ అధికారి జులుం ప్రదర్శించడం సహించబోనని తక్షణమే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హెచ్చరిం చారు. ప్రజల ఫిర్యాదు మేరకు మంగళవారం స్థానిక అటవీశాఖ కార్యాలయాన్ని ఆయన చేరుకొని ఎకో పార్కును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎకో పార్క్ ను శుభ్రంగా ఉంచేందుకు మెయింటెనెన్స్ క్రింద అటవీ అధికారులు ప్రతి మనిషికి 150 రూపాయలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. కానీ ఇటీవల అటవీ శాఖ ఇన్చార్జిగా వచ్చిన అధికారి జనవరి 1 నుండి 1000 రూపాయలు పెంచామని తప్పక చెల్లించాలని ప్రజలను ఒత్తిడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలి : ఒంటేరు

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త**



బాలికలు తమ ప్రతిభతో క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం సావిత్రి బాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇటీవల యోగివేమన విశ్వ విద్యా లయంలో జరిగిన అంతర్ కళాశాలల మహిళా ఖోఖో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థినులు శిరీష, నాగవీణ, హరిచందన, ధనలక్ష్మి, పురందేశ్వరి, ప్రవల్లిక, పావని, లలిత, సుచరిత, వైష్ణవి, నాగలక్ష్మి, తస్లీమ్, కరిష్మా, అమృత వర్షినిలను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, పశు సంవర్ధక కళాశాల సహాయ వ్యాయామ విద్య ఆచార్యులు హరిప్రియ, జాతీయ టెన్నిస్ క్రీడాకారులు ప్రముఖ వైద్యులు వరుణ్‌కుమార్ రెడ్డి అభినందించారు. హరిప్రియ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలను కూడా ఒక వృత్తిగా చేసుకుని బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కడప, రాయలసీమ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు మమ్మల్ని సంప్రదిస్తే వారికి అన్ని విధాల సహకరించి ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే ఈఈని సస్పెండ్ చేయాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చిన అఖిలపక్షం

**కడప ఏడురోడ్లు, జనవరి 3, ప్రభాతవార్త:**



చింతకొమ్మదిన్నె మండలం మూల వంక వద్ద ఉన్న పాత నేషనల్ హైవే రోడ్డుని బుద్ద ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే రియల్ ఎస్టేట్ మాఫియాకు అప్పగించిన ఈఈని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వం ఆ రోడ్డును స్వాధీనం చేసుకోవాలని కడప జిల్లా అఖిలపక్ష కమిటీ మంగళవారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్నాకి అఖిలపక్ష నాయకులు రవిశంకర్‌రెడ్డి, హరి ప్రసాద్, వెంకట్, శివ, నజీర్, అహ్మద్, ప్రతాప్ రెడ్డి, మాతయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఈ ప్రభుత్వ రోడ్డును ఒక ప్రైవేటు రియల్ ఎస్టేట్ మాఫియాకు తన ఇష్టానుసారంగా అప్పజెప్పిన ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డుకు ఇరువైపులా పూర్తిస్థాయి కాంపౌండ్ నిర్మించినా ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని అబద్దాలు చెప్పి పైఅధికారులకు రాతపూర్వకంగా ఇచ్చిన ఈఈపై చర్యలు తీసుకోకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని తెలిపారు. తక్షణమే ఈఈపై, బుద్ద ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీపీ నగర కార్యదర్శి మగ్బూల్ బాషా, సీపీఐ నాయకులు మద్దిలేటి పాల్గొన్నారు.

## హామీలు నిలబెట్టుకున్న ఆదర్శనీయుడు జగనన్న

**బ్రహ్మంగారి మఠం, జనవరి 03 ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అవ్వా తాతలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న మన ముఖ్యమంత్రి పింఛన్లను పెంచడంతో పండుగ వాతావరణం సంతరించుకుందని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెంచయ్యగారిపల్లె, శ్రీరామ నగర్ గ్రామాలలో గడప గడపకూ తిరుగుతూ మల్లేపల్లెలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యేతో పాటు జడ్పీటీసీ రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే అవ్వా తాతలకు, వితంతువులకు, వికలాంగులందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు అనుగుణంగా నూతన సంవత్సరం సందర్భంగా 250 రూపాయలు పెంచి 2750 రూపాయలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 62 లక్షలకు పైబడి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కన్వీనర్లను నియమించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన లేఖను లబ్ధిదారులకు చదివి వినిపించి ఆర్థిక కష్టాలు, కరోనా కష్టాలు రాష్ట్రానికి రావలసిన ఆదాయం రాకపోయినా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడం ఒక్క జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి పంట నమోదు కార్యక్రమం పరిశీలన

**–జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ**

**రామాపురం.జనవరి 03 ప్రభాతవార్త**



మండలంలోని చిట్లూరు, రాచపల్లి, మరియు హసనాపురం గ్రామాలని పంట నమోదును జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ మంగళవారం క్షే త్రస్థాయిలో సందర్శించారు. రైతు భరోసా కేంద్రంలోని సిబ్బంది క్షేత్రస్థాయిలో పంటలు ఏవిధంగా చేస్తున్నారో పరిశీలించాలన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు విధిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వై.నాగమణి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది చంద్రకళ, అప్సర మరియు వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడమే సీఎం ధ్యేయం



**పులివెందుల, జనవరి 3, ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సం క్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని వేము ల మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ కోగటం బయపురెడ్డి, వేముల ఎంపీ పీ చల్లా గంగాదేవిలు అన్నారు. వేముల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో విజయరాఘవరెడ్డి ఆధ్వర్యంలో పింఛను పంపిణీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. సీఎం వైఎస్ జగన్ పింఛను మొత్తాన్ని రూ.2500 నుండి రూ.2750కు పెంచి ఇస్తున్నాన్నారు. వచ్చే ఏడాది రూ.3వేలు ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకుడు చల్లా వెంకట నారాయణ, మండల ఉపాధ్యక్షురాలు లీలావతి, సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

**రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**

6వ తరగతిలో ప్రవేశానికి జవహర్ నవోదయ విద్యాలయం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని రాజంపేట మండలం నారంరాజుపల్లె నవోదయ విద్యాలయం ప్రధానాచార్యులు ఎం.గీతా ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 3 నుంచి 31వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30న జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు నవోదయ వెబ్‌సైట్‌లో చూడాలని ఆమె కోరారు. 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో విద్యార్థులు చేరేందుకు ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. ఇంకా ఎలాంటి సమాచారం కావాలన్నా నారంరాజుపల్లె నవోదయ విద్యాలయం హెల్ప్‌లైన్‌లో 9949472753, 9441882862, 9959698311, 9985738899 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో కోరారు.

## తొలి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**ఓబులవారిపల్లె, జనవరి 3, ప్రభాతవార్త:**

భారతదేశంలో ఉన్న పీడిత కులాలకు సంబంధించిన స్త్రీలు విద్యకు నోచుకోని సమయంలో మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే విద్యనభ్యసించి భారతదేశానికి ఆదర్శ మహిళగా ఖ్యాతి గడించిన ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు విద్యకు నోచుకోని సమయంలో సావిత్రిబాయి వివాహం చేసుకున్న సమయంలో ఆమెకు విద్యాభ్యాసం నేర్పించి ఎన్నో పాఠశాలలు నిర్మించి పేదలకు, మహిళలకు ఉచితంగా విద్యాభ్యాసం చేసి దేశంలోనే ఆదర్శమూర్తులుగా ఖ్యాతి సంపాదించారన్నారు. మంచి ఉపాధ్యాయురాలిగా మన్ననలు పొందారని ఆమె అడుగు జాడల్లో నేటి యువతరం పయనించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.

**పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

జగనన్న ప్రవేశపెట్టిన నూతనంగా ఎంపికైన పింఛన్లను లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే కొరముట్ల పంపిణీ చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలే ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజాభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, సీడీ నాగేంద్ర, ఎండీవో విజయారావు, గంగిరెడ్డి, నూకా జయపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, గౌరీశంకర్‌రాజు, గంగరాజు, రమేష్‌రెడ్డి, గిరిబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక కింద 7020 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్‌లు

**–జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

**రాయచోటి.జనవరి 03 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక ఇంద 7020 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్ల మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభనందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పింఛన్ కానుక కింద 62 లక్షల మంది లబ్ధిదారులకు 178641 కోట్ల రూపాయలు నేరుగా నగదు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు లైవ్ కార్యక్రమాన్ని జిలాళ్ల కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్‌వో సత్యనారాయణ, డిఆర్‌డిఎ పిడి సత్యనారాయణ, తదితరులు పవీక్షించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం పింఛన్ దారులు 218101 మందికి గాను 6.51 కోట్ల రూపాయలు పింఛన్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక భద్రత పింఛన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన సంవత్సరం కానుకగా పింఛన్ పెంపుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 2500 తీసుకుంటున్న పింఛన్ జనవరి నుంచి 2750 అందించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పింఛన్‌దారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు.

## క్రీడల్లో మానసిక ఉల్లాసం కలిగి ఉండాలి

**–రాయచోటి టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

**రామాపురం.జనవరి 03 ప్రభాతవార్త**



క్రీడల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతులుగా చేస్తాయని రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలోని శివ నర్సింగ్ కాలేజ్ అధినేత మన్నూరు భాస్కర్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు సంబందించిన 21 టీమ్‌లు సభ్యులు ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈనెల 14వ తేదిన ఫైనల్ ఉంటుందని ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా 30116, రెండవ బహుమతులు 20116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రికెట్ నిర్వాహకులు శివ నర్సింగ్ కాలేజ్ అధినేత మన్నూరు భాస్కర్, టీం ఆర్గనైజర్ కోచ్ మన్నూరు నాగార్జున, పసుపులేటి సుధాకర్, వెంకటేశ్వర్లు, నాగబసిరెడ్డి, ఖాదర్‌వలి, రామ్మోహన్, శివ, రాజారెడ్డి, తిరుపాల్, ప్రదీప్‌రెడ్డి, సుబహాన్, మన్నూరు జనార్దన్, చక్రాలరాధ, రవి పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో వైఎస్సార్ పెన్షన్ కానుక ప్రధానోత్సవం

**–మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి**

**రామాపురం.జనవరి 03 ప్రభాతవార్త**



రాష్ట్రంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో నెలకొంటున్నదని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండల అభివృద్ది కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పెన్షన్ కానును ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏ ముఖ్యమంత్రి చేయని సాహస కార్యక్రమాలు జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పెన్షన్ కల్పించడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. జడ్పిటిసి రమణ మాట్లాడుతు నూతన పెన్షన్‌లు ప్రతి గ్రామంలో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమండల అద్యక్షుడు, వైసిపి కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటి చైర మ్‌న్ కర్ణపు విశ్వనాథరెడ్డి, ఉపమం డల అద్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, నల్లగుట్టపల్లి గ్రామ సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, మండల అభివృద్ది అధికారి హైదర్‌వలి, ఏపివో సురేంద్రారెడ్డి, ఏటిఎం రెడ్డెమ్మ, మండలానికి సంబందించిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విలేజ్ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో బాధితుడికి బంగారు వస్తువులు అప్పగింత

**జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:**



గత నెల 31న మోరగుడి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుటుంబంతో కలిసి నూతన సంవత్సర సందర్భంగా షాపింగ్ చేసేందుకు జమ్మలమడుగు పట్టణా నికి వచ్చాడు. ఈ క్రమంలో రూ.5లక్షలు విలువైన బంగారు ఆభరణాన్ని బ్యాగును పోగొట్టుకున్నాడు. జమ్మల మడుగు సీఐ సదాశివయ్యను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తక్షణం స్పందించిన సదాశివయ్య ఎస్సై సుబ్బారావు, కానిస్టేబుళ్లను రంగంలోకి దింపి పట్టణంలో అణువణువు గాలించారు. సీసీకెమెరాలను పరిశీలించారు. జ్యువెలరీ అసోసియేషన్ వారిని అప్రమత్తం చేశారు. వారి సహకారంతో బంగారు ఆభరణాన్ని బ్యాగును వెదికి బాదితుడికి అందజేశారు. తక్షణం స్పందించి బంగారు ఆభరణాన్ని అందించడంతో ఎస్పీ ఈ సందర్భంగా పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## రామిరెడ్డి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె సమీపంలో ఉన్న కెసి అగ్రహారంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 5వ తేది నుండి ఎంట్రీ ఫీజులను స్వీకరిస్తారని, ఈనెల 7న క్రీడలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ బహుమతిని 50 వేలు, ద్వితీయ బహుమతి 25 వేలుగా బహుమతులను అందజేస్తామని రామిరెడ్డి రాజ్‌కుమార్ తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి నియోజకవర్గ రథసారథులు కొరముట్ల శ్రీనివాసులు, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముఖ్యులు పాల్గొంటారన్నారు.

## అక్రమ కుళాయి కనెక్షన్లను గుర్తించి రెగ్యులర్ చేయించాలి

**పులివెందుల రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :**



పులివెందుల పురపాలిక పరిధిలో అక్రమ కుళాయి కనెక్షన్లను గుర్తించి రెగ్యులర్ చేయించాలని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం వార్డు సచివాలయ అమెనిటీ సెక్రెటరీలతో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. పురపాలికలో జరుగుతున్న అభివృద్ధి పనిని విధిగా పరిశీలించాలని అన్నారు. ముఖ్యంగా పాట్‌హోల్స్ రోడ్డు రిప్లేపై దృష్టి పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

**గాలివీడు.జనవరి 03 ప్రభాతవార్త**



విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని అన్నమయ్య జిల్లా సాంఘీక సంక్షేమ సాధికారిక అధికారి డి.జాకీర్ హుసే న్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నూలివీడు గ్రామం ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిలో కలియ తిరుగుతూ బోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి బోజనం చేశారు. పదవతరగతి విద్యార్థులు కష్టపడి చదవి తల్లిదండ్రులకు, వసతి గృహ అద్యాపకులకు మంచి పేరు తీసుకురావాలిని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు వి.రవిబాబు, ఇ.రవీ ంద్రనాయక్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త**



నందలూరు ఉర్దూ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రిని నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందుతున్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత సంవత్సరంలో ఉర్దూ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో ఫస్ట్ వచ్చిందని, ఈసారి జిల్లా స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు అజీజ్‌అహ్మద్, నందలూరు ఎంపిటిసి సుభాన్, మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్‌బాషా, ప్రధానోపాధ్యాయులు అంజాద్‌అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న యువ నాయకులు విజయశేఖర్‌రెడ్డి

**నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త**



రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి చేతులమీదుగా నందలూరు మండలం చెన్నయ్యగారిపల్లె గ్రామంలో 2023 వార్త దినపత్రిక క్యాలెండర్‌లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ముక్కుసూటిగా ఎవరికి తలవంచకుండా వార్తలు ప్రచురించే వార్త పత్రికకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో రాష్ట్రంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల సమతాసైనికదళ్ చల్లా సురేంద్ర, ఉపాధ్యక్షుడు శివయ్య, కోశాధికారి కిరణ్‌కుమార్, సభ్యులు నాని, అనీల్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్‌కు లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరి

**– పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి**

**బద్వేలు అర్బన్, జనవరి 03 ప్రభాతవార్త :**



బద్వేలు నియోజకవర్గ స్థాయిలోని విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని ఏపి పెన్షనర్స్ సంఘం అసోషియేషన్ అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పెన్షనర్స్ సంఘం అసోషియేషన్ అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు తాలూకా స్థాయిలో విశ్రాంత ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికెట్ల కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ స్థాయిలో విశ్రాంత ఉద్యోగులు ప్రతి ఒక్కరూ లైఫ్ సర్టిఫికెట్ పొందుటకు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, పిపిఓ నెంబర్, పాన్ కార్డు వెంట తీసుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్దకు వచ్చి లైఫ్ సర్టిఫికెట్ పొందాలన్నారు. ఇప్పటికే దాదాపు 60 మందికి లైఫ్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని, మిగతా విశ్రాంత ఉద్యోగులందరూ లైఫ్ సర్టిఫికెట్లు పొందాలన్నారు. బద్వేలు తాలూకా స్థాయిలో ఉండే విశ్రాంత ఉద్యోగుల సమస్యలు ఏవైనా ఉన్నా వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం విశ్రాంత ఉద్యోగులు ఎస్.ఎస్.రాణి, హేమలత, కోశాధికారి గంగన్న, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కొప్పు శ్రీరాములు, రామసుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, గురుస్వామి, పుల్లంరాజు, నరసరాజు, పుల్లయ్య, పిచ్చయ్య, ప్రసాద్, యల్లారెడ్డి, చెన్నరాయుడుతో పాటు నియోజకవర్గ స్థాయి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రేషన్ బియ్యం

**33, 34 వార్డులలో రేషన్ పంపిణీపై ప్రజలు హర్షం**

**బద్వేలు అర్బన్, జనవరి 03 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని చేరువయ్యేలా ఎండియు వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో 20 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, గత కొన్ని నెలలుగా 35 వార్డులలో ఇంటి వద్దకే ఎండియు వాహనాల ద్వారా డీలర్ల ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ చేపట్టడం జరిగింది. గత కొద్దినెలల నుండి మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులకు గాను పలు వార్డులలో మాత్రమే ఇంటి వద్దకు వాహనం ద్వారా రేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల కాలంలో గత కొద్ది నెలల నుండి చాలా వార్డులలో ఇంటి వద్దకే వాహనం ద్వారా రేషన్ డీలర్లు పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు యధావిధిగా స్టోర్ వద్దకే వెళ్ళి రేషన్ తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే బియ్యంకు ఒకసారి వేలిము ద్ర, చెక్కర, కంది బేడలకు ఒకసారి వేలిముద్ర వేయాలంటే డీలర్లకు చాలా సమయం పడుతుండడంతో ఈ విషయాన్ని రేషన్ షాపు డీలర్లు అధికారులకు తెలియజేయగా స్పందించిన అధికారులు బియ్యం, చెక్కర, కందిబేడలకు ఒకేసారి వేలిముద్ర వేసే విధంగా చేయడంతో పంపిణీ సజావుగా జరుగుతుంది. మంగళవారం 33, 34 వార్డులలో డీలర్ సతీష్‌తో పాటు ఎండిఎ నరసింహ రాత్రి 7 గంటలైనా వార్డులోని గాండ్ల వీధి, రెడ్డెయ్య మఠం వీధి, బంకపాళెం, గూడెం వీధులలో రేషన్ బియ్యం, కందిబేడలు, చెక్కర ఇంటి వద్దకే వాహనం ద్వారా ఇవ్వడం పట్ల పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన హంగులతో పాతబజారు డ్రైనేజి

**ఉపసర్పంచ్ తోట శివసాయి**

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 2 ప్రభాతవార్త 2**



రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారులో నూతన హంగులతో డ్రైనేజి వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు పట్టణంలోని పాతబజారులో వాహనదారులకు, పాదచారులకు కొంత ఇబ్బందిపడే విధంగా ఇరుకురోడ్లు ఉండడంతో ఎట్టకేలకు డ్రైనేజి కాలువను పూర్తి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామంలో సిమెంటురోడ్లు, డ్రైనేజి వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామ పంచాయతిగా కోడూరు తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు.

## మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

**–అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి**

**రాయచోటి.జనవరి 03 ప్రభాతవార్త**



మహిళా అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక మాసాపేట శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు ప్రముఖ సంఘ సంస్కర్త సాయిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సుధాకర్ రెడ్డి మరియు అద్యాపక బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశం గర్వించదగిన మహిళ అని మూడనమ్మకాలను కాదని స్త్రీల కోసం పురుషులతో సమానంగా విద్యాఅవకాశాలు హక్కుల కోసం విశేష కృషి చేశారని తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలుగా కీర్తిగడించిన రచయిత్రిగా, ఎన్నో రచనలు, కవితలు చేశారని, కులమరియు లింగ వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్‌పూలే భార్య సావిత్రిబాయి పూలే అగ్రకుల మహిళలకు కూడా చదువుకునే అవకాశం లేని రోజుల్లోనే సమాజా కట్టుబాట్లను ఎదిరించి భారతదేశంలో మొదటి మహిళా ఉపాద్యాయునిగా బాలికలకు విద్యను అందించి చరిత్ర సృష్టించిందని తెలిపారు. ఇప్పటికి మహారాష్ట్రలో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళల పాఠశాలలో బాలికాదివస్‌గా నిర్వహిస్తున్నారు. తన భర్త అడుగుజాడలలో నడిచి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, వివిధ విభాగాల అధిపతులు, అద్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో హనుమంతునికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, జనవరి 03 ప్రభాతవార్త :**



ధనుర్మాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి,అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆంజనేయ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చనతో పాటు పలు విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా సత్యా టౌన్‌షిప్ అధినేత సముద్రాల సుబ్బారావు (గురు), సతీమణి పద్మావతి, కుమార్తె, గైనకాలజిస్ట్ డా॥ పవిత్ర, తుమ్మలపెంట సురేష్ బాబు, సతీమణి జయప్రదాదేవి కుటుంబ సభ్యులకు ఆలయ పూజారి వీరేశాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి సన్నిధిలో గజమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం సత్యా టౌన్‌షిప్ అధినేత ఎస్.వి.సుబ్బారావు మాట్లాడుతూ ధనుర్మాసం హనుమంతునికి చాలా ప్రీతికరమైన మాసం అని, ఈ మాసంలో స్వామివారికి అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన చేపట్టడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకట రమణతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ప్రసన్నాంజనేయ స్వామికి విశేష పూజలు :**

పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి ఆంజనేయ నగర్‌లో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు గంగిరెడ్డి, పుల్లయ్య, గుబ్బా వెంకట సుబ్బయ్యతో పాటు పలువురి ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా జొన్నలగడ్డ సుధాకర్, కొలిశెట్టి సత్యనారాయణ, కనమర్లపూటి శ్రావణ్ కుమార్, ముచ్చర్ల పుల్లయ్య, మేడా చంద్ర శేఖర్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.


## రాష్ట్రంలో జగన్ సర్కార్ నిరంకుశ పాలన

**రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జగన్ సర్కార్ నిరంకుశపాలన పతాకస్థాయికి చేరిందని, ఎమర్జెన్సి పెట్టినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడులు వేర్వేరు ప్రకటనల్లో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతునొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రోడ్లపై సభలు, ర్యాలీలు నిషేదించడం జగన్ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ప్రజావ్యతిరేక పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు ప్రజల్లో జరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఇటువంటి నిర్ణయం గత పాలకులు తీసుకొని ఉంటే జగన్ స్వేచ్ఛగా తిరిగేవారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా వైసిపి పార్టీకి ఓటమి భయం పుట్టుకుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు. బిజెపి సంక్రాంతి తర్వాత ప్రజాపోరు-2 కోసం పిలుపునిచ్చే తరుణంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఒక కుట్రగా అభివర్ణించారు.

## టిబిపై ఇంటింటి సర్వే చేయాలి

**అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ శైలజా**




**రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త**

టిబి వ్యాధిపై సబ్‌నేషనల్ సర్టిఫికేషన్ కార్యక్రమంలో భా గంగా ఆశావర్కర్‌లు ఇంటింటికి తిరిగి తప్పక సర్వే చేయాలని అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ శైలజా ఆదేశించారు. మంగళవా రం ఆకేపాడు పిహెచ్‌సిని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. డాక్టర్ అశ్వినిచంద్రను అభినందించారు. అనంతరం ఆశా మీటింగ్‌లో పాల్గొని సమగ్ర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మేంద్ర, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, సిద్ధిరామయ్య, రియాజ్, రాజమ్మ, రవి పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు బ్యాటరీ ఖదీర్‌ను పరామర్శించిన సుగవాసి ప్రసాద్‌బాబు

**రాయచోటి రూరల్, జనవరి 3, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం కొత్తపల్లెలో ఆరోగ్యం బాగాలేక మైనార్టీ నాయకుడు బ్యాటరీ ఖదీర్‌ను హైదరాబాదులో ఆసుపత్రిలో చూపించుకొని కోలుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా మంగళవారం మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు ఖదీర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మయాన ఇర్షాద్‌ఖాన్, ఖలీల్, ఖాదర్‌బాషా, ఫిరోజ్, మస్తాన్, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, వాసు తదితరులు పాల్గొన్నారు.